మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

## బీఆర్ఎస్ పార్టీలోనే

# కొనసాగుతా..!

**గిట్టని నాయకులు తప్పుడు ప్రచారం చేశారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం పై రాజీలేని పోరు**

**గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** తాను బీఆర్ఎస్‌కు రాజీ నామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గత వారం రోజుల నుండి సోషల్ మీడియాలో, వివిధ పత్రికలలో, ఛానల్ లలో వస్తున్న వార్తలన్నీ కూడా ఆ వాస్తవమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిచారు. తనను కొంతమంది నాయకులు కావాలని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రచార సాదనాలలో లీకులు ఇచ్చారని ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నాయకత్వంలో నరిచేస్తూ బిఆర్ఎస్ లోనే చివరి వరకు ఉంటానన్నారు. తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు అయ్యేదాకా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తానని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్న ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. వృద్ధులకు – మిగతా4లో..

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని పూలే బొకేతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కలిశారు ఈసందర్భంగా ఆయన అధికారి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌ని పూలబొకే శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పాలన పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి ,మున్సిపాల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ .నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ నాయకులు సత్య శివరెడ్డి బొంబాయి మన్యంకొండలు పాల్గొన్నారు .

# ధరణి పెండింగ్ ఉండొద్దు..

**దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

**మహబూబ్‌నగర్ కలెక్టర్ బి. విజయేందిర బోయి**

**జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం, రంగాపూర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 19 ప్రభాతవార్త :** ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు త్వరగా తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిరబోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ధరణి దరఖాస్తులు పెండింగ్ గురించి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్‌కు తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ రాజీవ్‌రెడ్డి బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గంగాపురం గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో పలు కాలనీల్లో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆమె గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. మిషన్ భగీరథ నీళ్ల ఎన్ని రోజులకు వస్తున్నాయి, నీరు శుభ్రంగా ఉంటుందా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీళ్ల త్వరగా సరఫరా అయ్యేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



గంగాపూర్ గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి**

**సర్కారు బడుల్లో చదువుకుని ఈ స్థాయికి ఎదిగా**

**ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట, జూన్ 19 ప్రభాతవార్త :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు గుర్తుంచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆ దిశగా పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలు తెరవక ముందే మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి పనులు కూడా పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించామన్నారు. ప్రతి గ్రామంలో విద్యాశాఖ అధికారులు బడిబాట కింద విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి బడి మానిన విద్యార్థులను బడిలో చేర్పించే బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి రాబోయే రోజుల్లో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని – మిగతా4లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలి..

**కలెక్టరేట్‌లో వివిధ కార్యాలయాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి**



వివిధ కార్యాలయాలను సందర్శిస్తున్న కలెక్టర్ బి. విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 19 ప్రభాతవార్త :** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం (కలెక్టరేట్)లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా – మిగతా4లో..

## ధరణి పోర్టల్ పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించండి..

**- ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి రోజు వారి పర్యవేక్షణ...**

**- ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెండింగ్ భూ సమస్యలను రానున్న 10 రోజుల్లో పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ నూతన కలెక్టర్ బదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి ఆర్డీఓలు, తహసీల్దార్లతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లాకలెక్టర్ బదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూవల్స్ కింద దాఖలైన ధరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ యుద్ధ ప్రతిపాదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా ధరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తైన వాటిని 3, 4 రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క ధరఖాస్తు కూడా పెండింగ్ లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటిని పరిష్కరించాలని స్పష్టమైన గడువును విధించారు. తాను ప్రతి రోజు ధరణి ధరఖాస్తుల పరిష్కారంపై ప్రతిరోజు పర్యవేక్షణ ఉంటుందన్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజవాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు మండలాల వారీగా తహసీల్దార్లను పరిచయం చేసుకున్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆర్డీఓలు నాగరాజు, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, శ్రీనివాసులు, కార్తీక్‌కుమార్, ఈడియం నరేష్, ధరణి సిబ్బంది ఉన్నారు..



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్

## బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా

# ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి...!

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి...!**

**వనపర్తి ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** బాలికలని ఉన్నత విధ్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి. అన్ని గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ. వేల ఫిక్స్డ్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం పాఠశాలకు, గ్రామ పంచాయతి కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పేదరికం , అక్షరస్యత రెడిండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మూలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు.కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్ లో కూడా టాపర్స్ గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ రోజు వనపర్తిలో అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి కానీ వెటర్నరీకి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు కాబట్టి వెటర్నరీ కాలేజీ తేచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యలో కాబట్టి వెటర్నరీ కాలేజీ తేచ్చేందుకు కీషి చేస్తానని చెప్పారు. విద్యలో ఇంకా ఈఅ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తారన్నారు. ఈ రోజు ప్రభుత్వం – మిగతా4లో..



వీఐపీ సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

# నెల చివరి నాటికి పూర్తి కావాలి:జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** వనపర్తి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పై విద్యా శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీ ల ద్వారా పనులు చేయించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పనులపై మండలాల వారీగా పూర్తి అయిన పనులు, ఇంకా పూర్తి కాకుండా పనులు కొనసాగుతున్న వాటి వివరాలు, ఆలస్యానికి గల కారణాలను ఏ.ఈ లను ప్రశ్నించారు. జూన్ మాసం చివరికల్లా అన్ని ఎపాఠశాల పనులు పూర్తి కావాలని, ఇంకా పనులు ప్రారంభం కాకుండా ఒక్క పాఠశాల మిగిలి ఉండకూడదని ఆదేశించారు. కార్యనిర్వహక ఇంజనీర్లు, డి.ఈ లు తరచుగా పాఠశాలలు సందర్శించి పనుల్లో వేగం పెంచాలని నాణ్యతలో రాజీ పడేది లేదని ఆదేశించారు. డి.ఈ.ఓ గోవిందరాజులు, సి.పి.ఓ చంద్రశేఖర్ రాజు, టి.ఎస్.ఈ డబ్ల్యూ ఐ.డి.సి ఉపకార్య నిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి.ఈ లు, ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

## అమానుషం...

# అమానవీయం...

**- చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన శిశువు...**



చెట్ల పొదల్లో శిశువును గుర్తించిన పోలీసులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడ శిశువును బ్యాగులో చుట్టి చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లిన సంఘటన బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూల్ రోడ్డులోని స్మశాన వాటిక ముందు భాగంలోని చెట్ల పొదల్లో చోటు చేసుకుంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆడ శిశువుగా నిర్ధారించారు. ఆ శిశువును నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శిశువును పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. శిశువు బుధవారం మధ్యాహ్నం డెలీవరి అయి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ–2 రామేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## అధైర్య పడొద్దు..

**- చల్లా వంశీచంద్‌రెడ్డికి రాహుల్ గాంధీ భరోసా**

**- రాహుల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంశీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సీడ బ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీ చంద్‌రెడ్డి రాహుల్ గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు బు ధవారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి బొకే అంద జేసి జన్మదిన – మిగతా4లో..



## నెట్టెంపాడు పునరావాస కేంద్రాల్లో

# పనులు పూర్తి చేయండి...

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్...**

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా వివిధ రిజర్వాయర్ల పరిధిలో నిర్వాసిత గ్రామాల ప్రజలకు నిర్మించిన పునరావాస కేంద్రాల్లో చేపట్టిన అన్ని పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నీటిపారుదల వాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పునరావస కేంద్రాల్లో నిర్వాసితుల సౌకర్యార్థం పాఠశాల, అంగాన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర భవన నిర్మాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్ల నీటి సామర్ధ్యం, ఆయకట్టు వివరాలు, వివిధ ప్యాకేజీ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇంకా ఎన్ని ఎకరాలు, వివిధ ప్యాకేజీ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇంకా ఎన్ని – మిగతా4లో..



పునరావస కేంద్రాలలో చేపట్టిన పనులను మ్యాప్ లో పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## ఉన్నత విద్యకు దూరం అవుతున్న బాలికలు

**కేజీబీవీలో సీట్లు దొరకక**

**మళ్లీ పొలం బాట పడుతున్న బాలికలు**

**జిల్లాలో ప్రతి మండలానికి**

**రెండు కేజీబీవీలు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎంపిపి విజయ్**

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో బాలికలకు సీట్లు దొరకక మళ్లీ పొలం బాట పట్టి వ్యవసాయ పనులు చేయడానికి సిద్ధమవుతున్నారు. బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్న వైనం గట్టు మండలంలో కనిపిస్తుంది. ప్రతి కేజీబీవీ పాఠశాలను ప్రభుత్వం 40 మందికి మాత్రమే అన్ని సదుపాయాలు కల్పిస్తుండగా ఈఏడాది విద్యా సంవత్సరంలో దాదాపు 55 మంది వరకు అడ్మిషన్లు పొందుతున్నారు. కానీ వారికి ఎలాంటి ఫుడ్ సదుపాయం పడుకోవడానికి ఇబ్బందికరంగా మారుతుంది. దీంతో కేవలం 40 మంది వరకే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అమలు చేయడంతో సీట్లు దొరకక అనేక మంది బాలికలు వెళ్లిపోతున్నారు. జిల్లాలో కనీసం మండలానికి రెండు కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు బాలిక విద్యకు పెద్దపీట వేశామని చెప్తూనే సీట్లు దొరకకపోవడంతో ప్రభుత్వం చెప్పేవన్ని అబద్దాలేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయడంలో బాలికలు విద్యపై ఇప్పుడిప్పుడే ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వం మాత్రం సీట్లు పెంచకపోవడంతో అనేకమంది విద్యార్థినిలు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇప్పటికే గట్టు కేజీబీవీ పాఠశాలలో 135 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని కావున కలెక్టర్ వెంటనే స్పందించి వారందరికి జిల్లాలో వివిధ కేజీబీవీల్లోను వివిధ సంక్షేమ హస్టల్లో సీట్లు ఏర్పాటు చేయించాలని అదే విధంగా గట్టు కేజీబీవీలో అదనపు సెక్షన్ ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలని కలెక్టర్‌తో చర్చించి వినతిపత్రం అందించారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గట్టు ఎంపిపి విజయ్

# శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల భవనం

**పరిశీలించిన తహసిల్దార్ మురళి గౌడ్**



**శ్రీరంగాపురం జూన్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్, ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ పై పెచ్చులు ఊడుతుని సమాచారం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ మురళీ గౌడ్ బుధవారం పరిశీలించారు. తాసిల్దార్ మాట్లాడుతూ ఇప్పుడు కురిసే వర్షాలకు పాఠశాల భవనం పై కప్పు పై వర్షం నీరు అలాగే ఆగడం వలన ఆ గోడల పై పెచ్చు ఊడుతుందని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడ్జెట్ తో సమస్యను పరిష్కారం అయ్యేలా మాస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్.ఐ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జీవిత, గ్రామ మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, రాజేందర్ నాయుడు, శ్రీనివాసులు,భాస్కర్, ఆనంద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్సి -2025 సివిల్స్ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం...

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం శ్వేతా ప్రియదర్శిని వెల్లడి**

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** ఈ నెల 17 నుండి జూలై 10 వరకు యుపిఎస్సి–2025 సివిల్స్ ప్రిలిమనరీ మెయిన్ పరీక్షల శిక్షణ కొరకు అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ సైట్ ద్వారా డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వార్షిక ఆదాయం 3.00లక్షలకు మించకుండా ఉన్న అభ్యర్థులకు టీజీఎస్సి స్టడీ సర్కిల్, హైదరాబాద్ లో 10 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లుగా ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక ప్రవేశ పరీక్ష జూలై 21న ఎస్సీ స్టడీ సర్కిల్ బంజారాహిల్స్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 040-23546552,8121626423 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# సామూహిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా సద్వినియోగం చేసుకోవాలి

**అమరచింత మున్సిపల్ ఛైర్‌పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్**



**అమరచింత జూన్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను కాలనీ వాసులు పరిశుభ్రంగా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్ పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ కోరారు. బుధవారం అమర చింత మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డులో ఏడు లక్షల నిధులతో ఏర్పాటుచేసిన సామూహిక మరుగు దొడ్లను మున్సిపల్ ఛైర్ పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీ ప్రజలు బహిర్భూమికి బయటకు వెళ్లకుండా కాలనీలో నిర్మించిన నూతన మరుగుదొడ్లను వాడాలని అలాగే పట్టణంలో మరుగుదొడ్లు లేని వారు తప్పకుండా వారి ఇంటి దగ్గర మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆమె కోరారు. మున్సిపల్ కేంద్రంలో వానాకాలం సీజన్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నూరల్ నజీబ్, ఐదో వార్డు కౌన్సిలర్, బిఎస్, రాజ్ కుమార్, మార్కెట్ వై మాజీ వైస్ చైర్మన్, నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం లారీ ఢీ మహిళ మృతి



**మక్తల్ ,జూన్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని సాయిబాబా మందిరం సమీపంలో జరిగిన ఘటనలో అనుగొండ గ్రామానికి చెందిన సంజీవ్ (45) అనుగొండ లక్ష్మి (40) మక్తల్ పట్టణం నుంచి వరి విత్తనాలు తీసుకుని కిరాయి ఆటోలో వేసి బైక్‌పై సొంత గ్రామానికి వెళ్తుండగా ఒక లారీ (టిఎస్ 06 యుసి 5688) వెనుక నుండి ఢీకొనడం వలన అదుపు తప్పి ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడడం వలన లారీ వెనుక టైర్లు అనుగొండ లక్ష్మీ తల భాగంపై నుండి వెళ్లగా, లక్ష్మీ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం కు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా సంజీవ్‌కు గాయాలయ్యాయి. అక్కడున్న స్థానికులు ప్రభుత్వ వాహనం అందుబాటులో లేక ఆటోపైన శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఘటనను చూసిన స్థానికులు నిర్ఘాంతపోయారు.

# మిషన్ భగీరథ కార్మికులకు జిఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

**ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి కె.సూర్యం**



**మక్తల్ ,జూన్ 19 ప్రభాతవార్త :** మక్తల్‌లో మిషన్ భగీరథ కార్మికుల జిల్లా కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కె. సూర్యం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సుమారు 20 వేల మంది మిషన్ భగీరథ కార్మికులుగా పని చేస్తున్నారు. అనునిత్యం ప్రతిరోజు మూడు షిఫ్ట్‌లలో కార్మికులు పని చేస్తున్నారు. వీళ్లకు కనీస వేతనాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు గ్రామాలకు త్రాగునీరు ఇస్తున్న లైన్‌మెన్‌లకు ప్రయాణ ఛార్జీలు ఇవ్వాలని, అందరికి పిఎఫ్, ఈఎస్‌ఐలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు జిఓ 60 ప్రకారం నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల గురించి పట్టించుకోలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగరథ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిరణ్ ఏజీ, భుట్టో, రాము, మిషన్ భగీరథ కార్మిక సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శిలు నరసింహారెడ్డి, మహేష్, శ్రీను, మునీర్‌పాషా, కాసిం పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించిన డీఏఓ వెంకటేశ్వర్లు..!!



**భూత్పూర్,జూన్ 19,ప్రభాతవార్త :** జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు బుధవారం భూత్పూర్ రూరల్,పట్టణ కేంద్రాలలో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. పట్టణ కేంద్రం లోని పీఏసీఎస్‌లో ఎరువుల, విత్తనాల స్టాక్ రిజిష్టర్లను డీఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రసాయన ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతు ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకాల జిరాక్స్ తో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే విక్రయదారులు ఎరువుల్ని అమ్మాలని,ప్రతి దుకాణాదారు ప్రతిరోజు స్టాక్ రిజష్టర్ వివరాలు స్టాక్‌బోర్డుపై ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మురళిధర్,పీఏసీఎస్ సీఓఈ రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అమరచింత జూన్ 19 ప్రభాతవార్త :** దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర ద్వారా దేశ ప్రజలకు చాటిన గొప్ప వ్యక్తి మాజీ అధ్యక్షులు, రాహూల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు, పోసరి విష్ణు అన్నారు. అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ పొందడానికి ఎనలేని కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహూల్ గాంధీ కే దక్కిందని భవిష్యత్తులో రాహూల్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా పదవి చేపడాతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాహూల్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, తౌఫిక్, దుబాయ్ మైనదిన్, ప్రభుదాస్, దేవరాజ్, సవరణ, కృష్ణా నాయక్, నాగు నాయక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజ్వారంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...**

**పండ్లు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి**

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం అంగన్వాడీ సెంటర్లో రాహూల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి, డి సత్యరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై శ్రీనివాస్ రెడ్డి హాజరై రాహూల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారులకు వారి చేతుల మీదగా పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన ప్రజానాయుడు రాహూల్ గాంధీ అన్నారు. భారత్ జోడో సుమారు నాలుగువేల కిలోమిటర్ల పాదయాత్ర చేసిన ఘనత రాహూల్ గాంధీకి చెందుతుందన్నారు. అదేవిధంగా కులాల పేరు మీద మతాల పేరు మీద భారతదేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి రాబోయే ఎన్నికలలో రాహూల్ గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మెకానిక్ గోవిందు, కొంకల గోకరన్న, డైనమిక్ లీడర్ నారాయణ, వడ్డే గోపాల్, తెలుగు మోహన్, తిరుమల్, లక్ష్మన్న, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, పారజాతమ్మ, అనంతమ్మ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**

**శ్రీరంగపురం జూన్ 19 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రాహూల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రాహూల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శ్రీరంగపురం జెడ్పిటీసి, డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఆటు పోట్లు ఎదురుక్కున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహూల్ గాంధీ అని అన్నారు. దేశంలో జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహూల్ గాంధీ పాత్ర ఎనలేదని కొనియాడారు. జోడో యాత్ర మొదలు పెట్టి యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బిజెపికి చుక్కలు చూపించిన వ్యక్తి రాహూల్ గాంధీ అని అన్నారు. అనునిత్యయం పేదల పక్షాన నిలిచే నాయకుడు రాహూల్ గాంధీకి వనపర్తి జిల్లా ప్రజల తరుపు నుంచి జన్మదిన శుభాకాంక్షలు కంబలాపురం ఎంపిటిసి ఎల్లస్వామి, మండల అధ్యక్షులు బి. రాములు యాదవ్, టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, ఉపాధ్యక్షులు విష్ణు, అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, రఘు, రంజిత్, శివ నారాయణ, రామరాజు, తిరుపతయ్య, గంగాధర్, చందు, సోప్పరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మాగనూరు,జూన్ 19 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలని బుధవారం తహసిల్దార్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని సంవత్సరాల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంటచేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మకులు అప్పుల పాలవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని అన్నారు. రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ. 500లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతనం చేయాలని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. 24న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు బాబు, మంగమ్మ, స్వర్ణలత, నర్మదా, ఉమాదేవి, గంగమ్మ, శాంతమ్మ, తాహేర, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

**ఆత్మకూర్ జూన్ 19 ప్రభాతవార్త :** ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ కార్మిక వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు ధర్నాను ఉద్దేశించి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హనుమంతు మాట్లాడుతూ 2021-22 సంవత్సరం నుండి ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ కార్మికులకు ప్రతి సంవత్సరం 30 శాతం చొప్పున వేతనాలను పెంచి తక్షణమే వేతనాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరిష్కరించేందుకుగాను ఉన్నాతిధికారులకు నివేదికలు అందజేస్తున్నట్లుగా తెలిపారు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఆరోగ్య కార్డులు అందజేయడమే కాకుండా ప్రావిడెంట్ ఫండ్ అమలు చేసి వారి భవిష్యనిధికి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గత ఆరు నెలలుగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నప్పటికి అధికారుల్లో చలనం రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి




ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటున్న ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి

**ఇటిక్యాల, జూన్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన ఎర్రన్న భార్య పార్వతమ్మ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ పోతురాజు సోమనాద్రి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కర్నూల్‌లోన విఆర్ ఆసుపత్రిలో కొండేరు గ్రామానికి చెందిన బొట్టుబిల్ల వీరన్న చికిత్స పొందుతుండగా ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అదే గ్రామానికి చెందిన తెలుగు మద్దిలేటి సహస్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని రూ. 5 వేల ఆర్థిక సహాయం ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి అందించారు. వీరి వెంట బీచుపల్లి జాకీర్ పాషా, బజారన్న, తిమ్మప్పగౌడ్, కృష్ణయ్య, పెద్ద సవరన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ వర్క్ చార్జడ్ అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి





**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త:** ప్రియదర్శిని జురాల ప్రాజెక్టు నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న వర్క్ చార్జుడు ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఈడుగోనిపల్లి వెంకటరాములు, కోశాధికారిగా రేవులపల్లి డి.కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా గడ్డం వెంకలయ్య, ఉపాధ్యక్షులుగా బి.వెంకటేశ్, వి. రామకృష్ణ, ఎండి మున్వర్, చెన్నమ్మ, పి.నర్సింహులు, కార్యదర్శులుగా బోయ సవారన్నా, చందాన్రాయుడు, బి.నల్లయ్య, అయ్యన్న, ప్రభాకర్, లక్ష్మన్న,గట్టయ్య రంగన్న,మునిస్వామి, మహాదేవప్ప, కృష్ణయ్య, ఖలీల్, సరస్వతమ్మ, సి.నర్సింహులు, ఎన్నికయ్యారు.

## స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్‌కు ఉచిత శిక్షణ

**బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే. రాములు**

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త :** టిజిబిసి స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ - 2025 కు సిద్ధమయ్యే అభ్యర్తుకు ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు బి.సి స్టడి సర్కిల్ డైరెక్టర్ కె. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బి.సి, ఎస్.సి, ఎస్.టి, ఈ.బి.సి నిరుద్యోగులు డిగ్రీ అర్హత కలిగి, వార్షిక ఆదాయం రూ 5.00 లక్షలను మించకుండా ఉన్న అభ్యర్థులు మాత్రమే అర్హులు అని అన్నారు. అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి అర్హులైన 100 మందిని ఎంపిక చేసి, వారికీ 9 నెలలు ఉచిత శిక్షణ, నాణ్యమైన స్టడి మెటీరియల్ తో పాటు భోజన వసతి కొరకు నెలకు రూ. 5000 ఇవ్వనున్నట్లు తెలిపారు. జూలై 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి గల జిల్లా నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 19 నుండి జూలై 3 వరకు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం : 08546-293022,040-24071178 (లేదా) మొదటి రైల్వే గెట్ టి.టి.ఎన్. బిల్డింగ్ నందు బి.సి.స్టేడి సర్కిల్ కార్యాలయం, గద్వాల్ నందు సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

## స్కూల్‌కు 100 కుర్చీలను వితరణ



**కొత్తకోట జూన్19 ప్రభాతవార్త:**మండలం అమడబాకుల మోడల్ స్కూల్‌కు ఐజమండల కేంద్రానికి చెందిన మధుగౌడ్ 100 కుర్చీలను వితరణ చేశారు.ఈసందర్భంగా దాతమధుగౌడ్ మాట్లాడుతూ మెరుగైన బోధనతో,ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న మోడల్ స్కూల్ భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.దాతమధుగౌడ్ వారి బృందం స్కూల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రిన్సి పాల్ శ్రీనివాసాచారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మధుగౌడ్, వారి బృందం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం : సిఐటియు




మాట్లాడుతున్న నల్లవెల్లి కురుమూర్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 19 ప్రభాతవార్త :** కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యాలయంలో దీప్లానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే పోరాటమే మార్గమని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఎనిమిది, తొమ్మిది నెలలుగా జీతాలు బకాయిలు ఉన్నాయని రెక్కాడితే డొక్కాడని కష్టజీవులకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. విఓఏలకు మే నెల జీతం బకాయి ఉందని, ఫీల్డ్ అసిస్టెంట్‌లపై పనిభారం పెంచిందని, అంగన్‌వాడి, ఆశా వర్కర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని, హమాలీలకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వ హామీని నిలుపుకోకపోతే ఉధృత ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని క్లేములు మంజూరులో పైరవీకారుల వల్ల లబ్దిదారులు నష్టాల పాలవుతున్నారని, ప్రమాద భీమాను రూ. 6,30,000 నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని, సాధారణ మరణానికి ఇచ్చే లక్ష 30 వేలను రెండు లక్షలకు పెంచాలని, 30 వేల పెళ్లికానుక 30 వేలను డెలివరీ కానుక లక్ష రూపాయలకు పెంచాలని, పెండింగ్ క్లెయిములన్నింటిని సత్వరము పూర్తి చేయాని, జిల్లా లేబర్ అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని తెలిపారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు 26 వేలకు పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, వేణుగోపాల్, రాజ్‌కుమార్, గోనెల రాములు, వరద గాలన్న, చంద్రకాంత్, వసియాబేగం, నారాయణగౌడ్, వెంకటేష్‌గౌడ్, పడాల వెంకటయ్య, బాలనాగయ్య, వెంకటేష్, ఎర్ర నరసింహా, సాగర్, కృష్ణ, నాగమణి, నారాయణ పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై సిబిఐ విచారణ జరిపించాలి




నీట్ పరీక్షపై సిబిఐ విచారణ జరిపించాలంటూ సంతకాల సేకరణ చేపట్టిన దృశ్యం

**ఆత్మకూరు జూన్ 19 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నిర్వహించినటువంటి నీటి పరీక్షలలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ వస్తున్న ఆరోపణల ఆధారంగా కేంద్ర ప్రభుత్వ తక్షణమే స్పందించి నీట్ పరీక్ష విధానం పై సిబిఐ విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అక్బర్ డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం రోజ మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నీట్ పరీక్ష పై సిబిఐ విచారణ జరిపించాలంటే సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఒకే పరీక్ష విధానాన్ని ప్రవేశ పెట్టి దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం నీట్ పరీక్ష విధానాన్ని ప్రవేశపెట్టి దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నీట్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరిగి పలువురి విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం అసాధారణమైన విషయంగా ఆయన పేర్కొన్నారు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పై విచారణ జరిపించాలంటూ ఆందోళనలు కొనసాగుతున్నప్పటికి దేశ ప్రధాని మాత్రం మౌనముద్ర వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు పరీక్షా విధానంలో గ్రేస్ మార్కులు కలపడం అంగట్లో విద్యను అమ్ముకోవడమేనని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి దేశవ్యాప్తంగా విద్యార్థులకు నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని సిబిఐ విచారణ కొనసాగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నట్లుగా ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈ వై నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్షులు జుబేర అహ్మద్ పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల పుస్తకాల ధరలను, ఫీజులను నియంత్రించాలి

**తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష**



**వనపర్తి,టౌన్ జూన్19 ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల తల్లి దండ్రులపై అధిక భారం మోపుతున్న ప్రైవేటు స్కూళ్లలో 1వ తరగతి చదువుతున్న విద్యార్థుల పుస్తకాలే 4 వేల రూపాయలు ఉంటే 10 వ తరగతి చదువు కనే విద్యార్థుల పుస్తకలు ఏ స్థాయి ధరలో ఉంటాయో అర్థం కావడం లేదని, టీజేస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు వనపర్తి జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరు మీదుగా విచ్చల విడిగా రూపాయలు దోచుకుంటున్నాయని ఆయన అన్నారు ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ఫీజులే గగనాన్ని అంటుకుంటు న్నాయని అదే విధంగా మధ్యతరగతి వారికి అందనంత దూరంలో ఉన్నా యని అయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యశాఖ అధికారులఆదేశాలను కూడా ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల ధరలపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక లేఖ రాస్తానని విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## అక్రిడియేషన్ కార్డు గడువు పెంపు

**బాలానగర్,జూన్19 ప్రభాతవార్త:** వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## పేదల విద్య, ఆరోగ్య రక్షణకు భారత సేవాశ్రమ సంఘం చేయూత

◆రాష్ట్ర కార్యదర్శి మునీశ్వర నందజీ



పుస్తకాలు వితరణ చేస్తున్న సభ్యులు

**మహబూబ్‌నగర్,జూన్ 19 ప్రభాతవార్త:** పేదల విద్య, ఆరోగ్య సంరక్షణకు భారత సేవాశ్రమ సంఘం చేయూతనిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి మునీశ్వర నందజీ అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు 300ల నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మునీశ్వర నందజీ మాట్లాడుతూ పేదల్లో విద్యావ్యాప్తి, ఆరోగ్య సంరక్షణయే ఏకైక లక్ష్యంగా భారత సేవాశ్రమ సంఘం పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తూ విద్యాపరంగా తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో పేదలకుఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. సంఘం సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకుని ఎదగాలని కోరారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లో సైతంప్రజలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు స్వామీజీ పేర్కొన్నారు.

**సేవలు ప్రశంసనీయం : నటరాజ్**

భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రెడ్‌క్రాస్ ఛైర్మన్ లయన్ డా. నటరాజ్ అన్నారు. గత 15 ఏళ్లుగా జిల్లాలో నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

**పేద విద్యార్థులకు వరం : అశ్విని చంద్రశేఖర్**

భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు పేద విద్యార్థులకు గొప్ప వరమని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వంతో పాటు భారత సేవాశ్రమ సంఘం, రెడ్‌క్రాస్ సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మెంబర్, యూత్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త బాబుల్‌రెడ్డి, లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ దివాస్

**చిన్నచింతకుంట,జూన్ 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాజ దివాస్ ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ బిజెపి ప్రధాన కార్యదర్శి నంబిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుఆకులఅంజన్న, లంకాలరవి, కుండగోకరి రవి, సురెందర్, దేవన్న, నరసింహ, నాగేష్, వెంకటేష్, సంజీవులు, సత్యం, శ్రీను, చంద్రి, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# యువత అగ్నివీర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ వి. సందీప్**

**వనపర్తి ప్రతినిధి జూన్19 ప్రభాతవార్త:** దేశరక్షణతో పాటు మంచి క్యారీర్ సాధించడానికి యువత అగ్నివీర్‌ను సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలోని బాలుర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హాల్లో ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అగ్నివీర్ అవగాహన సదస్సులో కల్నల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అగ్నివీర్ పై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. 17 నుంచి 21 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులు అగ్నివీర్ లో చేరి దేశరక్షణలో తమవంతు పాత్ర పోషించడమే కాకుండా ఉపాధి పొంద వచ్చు అన్నారు. అగ్నివీర్ లో వాయుసేన, నేవి, ఆర్మీ అనే మూడు విభాగాలు ఉంటాయని తెలిపారు. ఎంపిక అయిన రోజు నుండి నెలకు రూ.30,000 జీతము ప్రారంభం



హాజరైన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు




అగ్నివీర్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కల్నల్ సందీప్

అవుతుందని ఆరు నెలలు శిక్షణ పూర్తి అయ్యాక 3 సంవత్సరాల 6 నెలల సర్వీస్ చేయాల్సి ఉంటుందన్నారు. అగ్నివీర్ లు సాయుధ దళంలో విశిష్టమైన ర్యాంకును కలిగి ఉంటారని, 4 సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన తర్వాత ఇతర రంగాలలో ఉపాధి కోసం క్రమశిక్షణ, చైతన్యవంతమైన, ప్రేరేపిత, నైపుణ్యంకలిగిన వర్క్‌ఫోర్స్‌గా సమాజానికి తిరిగి వెళతరాని తెలిపారు 4సంవత్సరాల తర్వాత అగ్నివీర్ లకు రూ.11.71 లక్షల సేవానిధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరూ దేశరక్షణలో సైనికులుగా కొంత కాలం సేవలు అందించేందుకు, పటిష్టమైన దేశభద్రత కొరకు అగ్నివీర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్, జిల్లా యూత్ అండో స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, ఎన్.ఎన్.ఎస్అధికారిధాంసింగ్, లెక్చరర్ ఉమా, ఇతర లెక్చరర్లు, ఎన్.సి.సి క్యాడేట్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవం





భారీ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి











ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన దృశ్యం

**వనపర్తి ప్రతినిధి జూన్19 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకుడురాహూల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరు కలిసి కేకు కట్ చేసి కార్యకర్తలకు కేకు తినిపించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి నియోజకవర్గంతరపునుండి రాహూల్ గాంధీకి ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను రాహూల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోని బడుగు బలహీన వర్గాలు అందరూ బాగుంటేనే దేశం బాగుంటుంది అని అందరిని ఒక తాటికి తెచ్చి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరుడు దేశ సంపద పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఇందిరమ్మ మనవడు రాహూల్ గాంధీ రాబోయే కాలానికి కాబోయే ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం తన ప్రాణాలు కూడా గెలిపించడం కోసం తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా కృషి చేసిన వ్యక్తి రాహూల్ గాంధీ కొన్ని అనివార్య కారణాలవల్ల బిజెపి ప్రభుత్వం మోడీ కూటమితో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది రాబోయే రోజుల్లో భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి రాహూల్ గాంధీ ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తాడు అలాంటి నాయకుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పీసీసీ సభ్యులు వనపర్తి మున్సిపల్ చైరమన్, వైస్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్స్ కోఆప్షన్‌నెంబర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు బూత్ కమిటీ ఏజెంట్లు ఐ ఎన్ టి యుసికాంగ్రెస్ పార్టీఅనుబంధ సంఘాలనాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కొత్తకోట జూన్ 19 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలో భావి భారత కాబోయే ప్రధాని రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు అదేవిధంగా హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, వనపర్తి జిల్లా కార్యదర్శులు ఎన్‌జె బోయేజ్, పాపయ్య కృష్ణారెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారావు బీచుపల్లి యాదవ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనన్న, జెడ్పిటిసి పిజె బాబు, మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, జెఎమ్ మిషేక్ , రాష్ట్ర ఫిషర్ మ్యాన్ కార్యదర్శి సంద వెంకటేష్, కొత్తకోట మండల ప్రచార కార్యదర్శి పి. మోహన్ రెడ్డి, కోత్తకోట పట్టణ కార్యదర్శి రవీందర్ రెడ్డి, జెసిబి రాము, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు కరాటే శీను, మాజీ డైరెక్టర్ పి. నరేందర్ సాగర్, డబ్బు లక్ష్మన్న కదిరి సాయిల్ యాదవ్, ముంత సాయిలు యాదవ్, జి సాయిరాం యాదవ్ పి. శ్రీనివాస్ రెడ్డి, జె.సుభాస్ ,ఎం భాస్కర్, గంగు, రంగారెడ్డి, శివ కుమార్ రెడ్డి, జె జాన్ , రాము, రాఘవేంద్ర గౌడ్, కదిరి మహేష్, సిరాజ్ భాయ్, పెంటన్న యాదవ్, సాయిలు యాదవ్, విశ్వనాథం, కానయపల్లి గోకరన్న, సిమ్మి యాసోస్, సైకిల్ షాప్ జబ్బార్, టైలర్ గఫార్, సికరాజ్ బాయ్, వి శ్యాంకుమార్, సజాద్ అలీ, ఎండి ముజీబ్, ఎండి తయాబ్, కోత్తకోట పట్టణ సహాయ కార్యదర్శి మతిన్, అజ్జు, అలీమ్, మహేష్, భాస్కర్, కొత్తకోట పట్టణ మైనార్టీ అధ్యక్షులుఇజాజ్ అలి, బాబు, కర్ణకుమార్, జి.రాములు, రాముడు, కృష్ణయ్య, మధ్యమొనిఅంజన్న యాదవ్. కదిరే మహేష్, రవి, అంజి, సాయికుమార్, డి.శ్రీకాంత్, ముద్దు నవీన్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, కార్తీక్, సోషల్ మీడియాకన్వీనర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

**ఇటిక్యాల,జూన్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపి రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను విద్యార్థిని, విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్,జూన్19 ప్రభాతవార్త:** భారతదేశం గర్వించదగ్గ నాయకుడు అచల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీహరి చేతుల మీదుగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్‌కుమార్, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, నాయకులు కర్రెమ్ హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**భూత్పూర్,జూన్19,ప్రభాతవార్త:** ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఆధ్వర్యంలో భూత్పూర్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటుపార్టీ నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, పవన్ కుమార్, శివరాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

**అమరచింతలో:** దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర ద్వారా దేశ ప్రజలకు చాటిన గొప్ప వ్యక్తి మాజీ అధ్యక్షులు, రాహూల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు, పోసరి విష్ణు అన్నారు. అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, తౌఫిక్, దుబాయ్ మైనదిన్, ప్రభుదాస్, దేవరాజ్, సవరణ, కృష్ణానాయక్, నాగు నాయక్, ఫయాజ్ పాల్గొన్నారు.

**గద్వాలలో:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం అంగన్వాడీ సెంటర్లో రాహూల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి, డి సత్యరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై శ్రీనివాస్ రెడ్డి హాజరై రాహూల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారులకు వారి చేతుల మీదగా పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో అత్యంత ప్రజదారణ పొందిన ప్రజానాయుడు రాహూల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు శ్రీనివాస్‌గౌడ్, మెకానిక్ గోవిందు, కొంకల గోకరన్న, డైనమిక్ లీడర్ నారాయణ, వడ్డే గోపాల్, తెలుగు మోహన్, తిరుమల్, లక్ష్మన్న, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, పారజాతమ్మ, అనంతమ్మ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగపురంలో:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రాహూల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రాహూల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శ్రీరంగపురం జెడ్పిటీసి, డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఆటు పోట్లు ఎదురుక్కున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహూల్ గాంధీ అని అన్నారు. దేశంలో జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహూల్ గాంధీ పాత్ర ఎనలేదని కొనియాడారు. అనునిత్య యం పేదల పక్షాన నిలిచే నాయకుడు రాహూల్ గాంధీకి వనపర్తి జిల్లా ప్రజల తరపునుంచి జన్మదిన శుభాకాంక్షలు కంబలాపురం ఎంపిటిసి ఎల్లస్వామి, మండల అధ్యక్షులు బి. రాములు యాదవ్, టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, ఉపాధ్యక్షులు విష్ణు, అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, రఘు, రంజిత్, రామరాజు, తిరుపతయ్య, గంగాధర్, చందు, సోప్పరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్ర పంపిణీ

●గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



నులిపురుగుల నివారణ పోస్టర్‌ను ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం విద్యార్థులకు ఈ నెల 20న నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండోజోల్ వేయించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 20 న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు ఒక లక్ష 53 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాటశాలలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హస్టల్‌లలో, గురుకులాలు, అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీనమిస్సయిన వారికి తిరిగి 27 వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగాఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికి వేయించాలని సూచించారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో విజయవంతం నిర్వహించాలని సూచించారు. వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి వర్షపు నీరు గుంతలలో నిలవకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మురికి కాలువలను శుభ్రం చేసి దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి అరికట్టాలన్నారు. డెంగ్యూ, మలేరియావ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసమావేశంలో జిల్లా వైద్యాధికారి శశికళ, ఉపవైద్యాధికారి సిద్దప్ప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి, డిఆర్డిఓ నర్సింగ్ రావు, డిపిఓ వెంకటరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ్‌రాజ్, షెడ్యూల్డ్ కులాలు బిసి సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, అలంపూరు, అయిజ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం

●జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్



**వనపర్తి టౌన్ జూన్ 19 ప్రభాతవార్త:** జాతీయ నులి పురుగుల నివా రణ కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్య క్రమం మన జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, అంగన్వాడీ సెంటర్స్ లో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలకు అందరికి నెడు ఈ ఆల్బెండజోల్ మాత్రలను మింగిస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాడానికి విచ్చేయుచున్న ముఖ్యఅతిథులుగా ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జడ్పీచైర్మన్ లోక్నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ బాలికల పాఠశాల అంబేద్కర్ చౌరస్తా వనపర్తిలో ప్రారంభిస్తారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ తెలియజేసినారు.

## 22న సైక్లింగ్ పోటీలు



**మక్తల్,జూన్19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమి అడ్మిని స్ట్రేటర్ ఆఫీసర్ నందకిశోర్ గోకుల్, సైక్లింగ్ కోచ్ విజయభాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 22న శనివారం ఉదయం 7 గం.లకు మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో నారాయణపేట జిల్లా స్థాయి 5 కి.మీ. రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలు 12 నుండి 15 సంవత్సరాల మధ్య గల బాలురకు మాత్రమే నిర్వహించి గెలుపొందిన బాలురను ఈనెల 24, 25 తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ అకాడమీలో ప్రవేశం కొరకు జరిగే సైక్లింగ్ పోటీలకు పంపుతామని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి గోపాలం స్టేడియం లో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా డివైఎస్ఓ వెంకటేష్‌శెట్టి ప్రారంభిస్తారని బి. గోపాలంతెలిపారు. ఈ సైక్లింగ్‌పోటీలలో పాల్గొనే బాలురు బోనఫైడ్, ఆధార్‌కార్డు, క్రీడాదుస్తులు ధరించిసొంతసైకిల్‌తో పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో సైక్లింగ్ అసోసియే షన్ నిర్వహణ కార్యదర్శులు సి.అమేష్, బి. దామోదర్, ఎస్. రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు గద్వాలకు ఎంపీ మల్లు రవి రాక

**గద్వాల ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలో ఎంపీగా భారీ మెజార్టీ తో గెలిచిన డాక్టర్ మల్లు రవి గురువారం తొలిసారిగా గద్వా ల్ జిల్లా కేంద్రానికి వస్తున్నారని జడ్పి చైర్మన్ ,గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య తెలిపారు ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతూ గద్వాల పట్టణంలో విజయోత్సవ ర్యాలీ ఉంటుందన్నారు ఉదయం 10:00లకు అనంపురం స్టేజ్ వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అన్నారు. అంబేద్కర్ చౌక్, వైఎస్ఆర్ చౌక్‌ల గుండా ర్యాలీ కొనసాగుతుంది అన్నారు. ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం ,సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు .ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వివిధ శాఖలు, జిల్లా అధికారులతో రివ్యు మీటింగ్ ఉంటుందన్నారు, ముఖ్య అతిథులుగా రాష్ట్రఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఏఐసిసి కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ,కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ,నాగర్‌కర్నూల్ ఎంఎల్ఏ రాజేష్ రెడ్డి ,వనపర్తి ఎంఎల్ఏ మేఘారెడ్డి పాల్గొంటున్నారు అని ఆమె తెలిపారు .కావున నియోజకవర్గంలోని అన్నీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE:CITY CIVIL COURTS: AT : SECUNDERABAD**

**OS NO. 483 / 2021**

**Between:**
**State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager .....Plaintiff**
**And**
**Sri Mole Surender Goud and antoher .....Defendants**

**To,**
**Sri Mole Surender Goud S/o Mole Kondanna Goud,** R/o H.No. 5-83, Musapet, Addakal, Sankalmaddi, Mahabubnagar – 509 380. O/o Driver, TSRTC, Ranigunj – I, Secunderabad-03.

Please take notice that the above named plaintiff instituted the above suit against you as Defendant no.1 for recovery of **Rs. 1,22,364-00 Ps.** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **03-07-2024 at 10.30 AM.** In default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court
**D.K. Lakshmi Kumari, Advocate**
**Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5 Manikanta Paradise Apts., Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad - 500 039. Cell No. 99488 68080**

## బీడీ ప్యాకింగ్ వర్కర్స్ వేతనాలు పెంపు


మాట్లాడుతున్న సూర్యం

**చిన్నచింతకుంట,జూన్ 19 ప్రభాతవార్త:** 1000 బీడీ ప్యాకింగ్‌కు గతంలో ఏడు రూపాయల 65 పైసలు పాత ఒప్పందంపైన పెరిగిన వేతనం 85 పైసలతో కలిపి ఎనిమిది రూపాయల 50 పైసల్ 1000 బీడీకు ఒప్పందం జరిగిందని ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి కె. సూర్యం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఎస్ దేవదాసు అన్నారు. ప్యాకింగ్ వర్కర్స్ అందరు గత మే నెలలో ఫస్ట్ నుండి లెక్క మేనేజ్‌మెంట్‌తో తీసుకోవాల్సి ఉంటుంది. ప్యాకింగ్ వర్కర్స్ అందరూ ఈ విషయాన్ని గమనించి పెరిగిన వేతనం తీసుకోవాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండన్న, ఉపాధ్యక్షుడు కోళ్ల వెంకటన్న, వనపర్తి జిల్లా కార్యదర్శి పి. అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు సామేలు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈఒప్పందం రెండు సంవత్సరాల వరకు కొనసాగుతుంది.ఇది మేనేజ్‌మెంట్‌తో కుదిరినఒప్పందాన్ని అన్ని ఫ్యాక్టరీల యజమానులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నులి పురుగులను అరికడదాం!


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,జూన్19 ప్రభాతవార్త:** చిన్న పిల్లల్లో నులి పురుగులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని వాటిని పూర్తిగా అరికడదామని కర్ని పిహెచ్‌సి వైద్యులు డా. తిరుపతి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కర్ని పిహెచ్‌సి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 19 ఏళ్లలోపు వారందరికి ఈనెల 20న ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, రూప, వైద్య సిబ్బంది సులోచనమ్మ, నరసింహ, చెన్నకేశవ్, సాయిబాబు, ఎఎన్ఎం చంద్రకళ, ఆశా వర్కర్లు జ్యోతి, అనిత పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**కల్వకుర్తిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీడీఓ వెంకటరాములుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు.కొన్ని గ్రామాల్లో మల్టీపర్పస్ విధానం వల్ల ముగ్గురు జీతం ఐదు మందికి పంచుతున్నారని, వారికి వచ్చే 8,9 వేల జీతం మూడు, నాలుగు నెలలకొకసారి రావడం పట్ల కుటుంబంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు,ప్రతి నెల అప్పులతో కాలం వెళ్లదీయాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి ప్రతి నెల 5వ తేదీ వరకు జీతాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, ఉపాధ్యక్షులు మైసమ్మ, అర్జున్, సహాయ కార్యదర్శి మల్లేష్, తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మండల కో ఆర్డినేటర్ గుడి శ్రీనివాస్

**లింగాల,జూన్19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు మండల కో ఆర్డినేటర్ గుడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కో ఆర్డినేటర్ గుడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబ సంస్థలో సభ్యత్వం కలిగి పొంది ఉండాలన్నారు. ఈ సంస్థ ద్వారా వచ్చే నిత్యావసర సరుకులు సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పది మంది కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గామఫౌండేషన్‌చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ దుర్గాప్రసాద్, ఎత్తప్ప ఆనందరావు, కొండల్ చిన్నారెడ్డి, నిరంజన్, మల్లేష్, రాజు, విమలమ్మ, వెంకటమ్మ, తిరుపతమ్మ, ఊసమ్మ, నాగమణి, జంగయ్య, రాము, శివ పాల్గొన్నారు.

## నెట్టెంపాడు పునరావాస కేంద్రాల్లో పనులు పూర్తి చేయండి...

మొదటి పేజీ తరువాయి భాగం..
ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఎస్ ద్వారా జిల్లాలోని ఆయకట్లుకు అనుకున్నంత స్థాయిలో నిటీని వినియోగించకపోవడానికి కారణాలు, తుమ్మిళ్ల రిజర్వాయర్ల ద్వారా ఎంత నీటిని ఆయకట్టుకు అందించేందుకు అవకాశం ఉందని అడిగారు. పిజెపి ద్వారా వర్షాకాలంలో వరద నీటిని ఎంత వరకు ఎత్తిపోతల పథకాలకు వాడుకునేందుకు అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో సాగవుతున్న ఆయకట్టు వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. అలాగే జిల్లాలోని ఆయా ప్రాజెక్టుల భౌగోళిక మ్యాప్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గుర్రంగడ్డ గ్రామం వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. సామావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈలు రహీముద్దీన్, వెంకటేశ్వరరావు, జుబేర్ అహ్మద్, విజయ్ కుమార్‌రెడ్డి, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ యాప్ సర్వేను పక్కాగా పూర్తి చేయాలి

● ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**కొత్తకోట జూన్ 19 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా మిషన్ భగీరథ యాప్ సర్వేను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి మిషన్ భగీరథ సర్వే స్థితిగతులను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు.సంకిరెడ్డి పల్లి గ్రామంలో మిషన్ భగీరథ సర్వే చేసే ప్రక్రియను స్వయంగా దగ్గరుండి పర్యటించారు. గ్రామంలో నీరు క్రమం తప్పకుండా సరఫరా అవుతున్నాయా లేదా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు. మిషన్ భగీరథ సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.


మిషన్ భగీరథ నీటిపై గ్రామ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్

**అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన...**
సంకిరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఏమేమి పనులు చేసారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని కనీస సౌకర్యాలు తాగునీరు, మరుగుదొడ్లపనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పిల్లలకోసం క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని చెప్పారు. జడ్పీ సీఈఓయాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓ రవీందర్,పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్‌సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను ఏకం చేసేందుకు భారత్ జోడోయాత్ర

● రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయం: డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి
● మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్19 ప్రభాతవార్త:** ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం రాహుల్‌గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4 వేల కి.మీ.లు భారత్ జోడోయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ పోరాట పటిమ పట్ల యావత్ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మాకెంతో గర్వంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, నాయకులు రంగారావు, ఎస్. వెంకటేష్, సిజె బెనహర్, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రి, జహీర్ అఖ్తర్, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, అజ్మత్‌అలీ, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తదితరులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.


రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్



**బోయపల్లి వార్డులో రక్తదాన శిబిరం...**
రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక బోయపల్లి వార్డులో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌హక్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అబ్దుల్‌హక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు

**తెల్కపల్లి,జూన్ 19 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బొప్పల్లి ఆలేరు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎఎన్ఎం నిరంజనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాభ్యాసం సమయంలో శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు, ఎలికా పాములు తయారవుతాయని, వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్ర విశేషంగా పని చేస్తుందని అన్నారు. శరీరంలో నులి పురుగులు ఉండడం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక,శారీరక పెరుగుదల,చురుకుదనం మందగిస్తాయని పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయని అన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా వేస్తామని అన్నారు. విద్యార్థులు ఈనెల 20న హాజరు కాకుంటే తిరిగి 27న మాత్రలు అందజేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడునరహరి, సత్యం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలయ్య, మణికంఠ, కవిత, రవి, బొప్పెల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునిల్, తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్, హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు సునిత, సంతోష తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి


మృతి చెందిన హనుమంతు

**మిడ్జిల్,జూన్ 19 ప్రభాతవార్త:** మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మిడ్జిల్ మండలంలోని లింబ్యాతండాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని లింబ్యా తండాకు చెందిన హనుమంతు (28) హైదరాబాద్‌లో మేస్త్రీ పనిచేస్తే జీవనం సాగిస్తుండేవాడు. వారం రోజుల క్రితం పని నిమిత్తం హనుమంతు కుటుంబం మిడ్జిల్ మండలంలోని లింబ్యాతండాకు వచ్చారు. హనుమంతు సోమవారం కొత్తపల్లిలో మందు కల్లు తాగి అక్కడినుండి తండాకు చేరుకున్నారు. అక్కడ లిక్కర్ తాగి తన పొలం వద్దకు వెళ్లి పొలంలో ఉన్న గుట్ట వద్దకు వెళ్లి మద్యం మత్తులో పొలానికి కొట్టే పురుగుల మందు తాగడంతో మృతి చెందినట్లు తెలిపారు. సోమవారం నుండి భార్య, తల్లిదండ్రులు ఎంత వెతికినా కనబడలేదు. మంగళవారం రాత్రిమృతుడి పెదనాన్న కుమారుడు పొలంలో వెతకగా పొలంలోని గుట్టవద్ద హనుమంతు మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య,చిన్నబాబు, పాప ఉండడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**బిజెపి యువ నాయకుల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...** లింబ్యాతండాకు చెందిన బిజెపి పార్టీ యువ నాయకులు మృతుడు హనుమంతు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో జర్పుల విష్ణునాయక్, శంకర్, గంగు, గోపి, గోవింద్, గణేష్, గ్రామస్తులు భాష, గోపాల్, రాము పాల్గొన్నారు.


మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

మొదటి పేజీ తరువాయి భాగం..
ఆయన తెలిపారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయికి ఎదిగానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఉన్నతంగా చదివిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను ఏకాగ్రతతో చదువుకున్నప్పుడే ఉన్నతంగా ఎదిగి, గ్రామానికి, మండలానికి పేరు తీసుకొస్తారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థులకు ఎమ్మెల్యే పాఠ్యపుస్తకాలను అందజేశారు. 317 జిఓ సవరణ చేపట్టేలా చూడాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ బయట కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విండో ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మహమూద్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, పిఆర్ఏఈ కురుమూర్తి, జిహెచ్‌ఎం మాధవి, నాయకులు వెంకటేష్, దామోదర్, రంజిత్‌కుమార్‌రెడ్డి, గంజి బాలరాజ్, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్, సురేష్, ప్రతాప్, శేఖర్ శ్యాంసోన్, జయరాజ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా..!

మొదటి పేజీ తరువాయి భాగం..
వికలాంగులకు వితంతువులకు ఆసరా పింఛన్లు సకాలంలో ఇవ్వలేకపోతుందన్నారు. రైతులకు రైతు భరోసా కింద రైతు బంధు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్ను కాంగ్రెస్ లోకి రావాల్సిందిగా కోరుతున్న విషయం వాస్తవం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై రాజీలేని పోరాటం చేస్తానని ఆయన అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉండడం ఇది ఏమి కొత్తది కాదని, ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజలకు అవసరమైన పనులు చేసి పెట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిమిత్తం ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రులను, జిల్లా మంత్రిని, జిల్లా ఇన్చార్జి మంత్రిని తప్పకుండా కలుస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే అని అధికారులు ఎవరైనా వివక్ష చూపుతే సహించేది లేదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హెచ్చరించారు.ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజల చేత, రాజ్యాంగబద్ధంగా, ఎన్నిక కాబడిన ఎమ్మెల్యేనని, నా విషయంలో ఎ అధికారైన వివక్ష చూపి పనులు చేయకుంటే న్యాయ స్థానానికి వెళ్లడం జరుగుతుంది అన్నారు. ఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎంపీపీ విజయ కుమార్, జడ్పిటీసి రాజశేఖర్ . పార్టీ అధ్యక్షులు గోవిందు కౌన్సిలర్లు మురళి తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలి


వివిధ కార్యాలయాలను సందర్శిస్తున్న కలెక్టర్ బి. విజయేందిర బోయి



మొదటి పేజీ తరువాయి భాగం..
కార్యాలయాల సముదాయంలోని అన్ని జిల్లా కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన గదులు, వసతులు తదితర వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటి, రెండవ ఫ్లోర్‌లలో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, కలెక్టరేట్ సెక్షన్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్ని కార్యాలయాలలో అనవసరంగా ఉన్న సామాగ్రిని వెంటనే తీసివేయాలని సూచించారు. జిల్లాకలెక్టర్ వెంటరెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డిఆర్ఓ కెవివి రవికుమార్, కలెక్టరేట్ ఏఓ శంకర్ తదితరులు ఉన్నారు.

## బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి


సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మొదటి పేజీ తరువాయి భాగం..
టాటా గ్రూప్ తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, తద్వారా 30 లక్షల ఉద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

**ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది...**
ఎమ్మెల్యే మేఘారెడ్డి వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అన్నారు. ఆ దిశగా వీఐపీ సంస్థ బాలిక విద్యను ప్రోత్సహించడం ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్‌లో కూడా వీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజు,మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకాల మహేష్, వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులుబీకృష్ణ, కదిరేరాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు..

మొదటి పేజీ తరువాయి భాగం..
శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాహు ల్ గాంధీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల వివరాలు ఆరా తీశారు.ఈసందర్భంగా మహబూబ్‌నగర్‌లో బీఆర్ ఎస్ పూర్తిగా బీజేపీకి ఓట్లు మళ్లించిన విధానాన్ని వంశీ వివరించారు. ఓటమికి గల కారణాలు తెలుసుకొని చల్లా వంశీకి రాహుల్‌గాంధీ మనోధైర్యం చెప్పారు. అధైర్యపడొ ద్దని నైతికంగా పాలమూరులో కాంగ్రెస్‌పార్టీ గెలిచింద న్నా రు. చివరివరకు గట్టిపోటినివ్వడాన్ని అభినందించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఆత్మకూర్ జూన్ 19 ప్రభాతవార్త:** ఆత్మకూర్ మున్సిపల్ కార్యాల యంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ తెలం గాణ ప్రగతిశీల మున్సిపల్ కార్మిక వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతిప త్రం సమర్పించారు ధర్నాను ఉద్దేశించి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హనుమంతు మాట్లాడుతూ 2021-22 సంవత్సరం నుండి ఆత్మ కూరు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ కార్మికులకు ప్రతి సంవత్సరం 30 శాతం చొప్పున వేతనాలను పెం చి తక్షణమే వేతనాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరిష్కరించేందుకుగాను ఉన్నాతిధికారులకు నివేదికలు అందజేస్తున్నట్లుగా తెలిపారు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఆరోగ్య కార్డులు అందజేయడమే కాకుండా ప్రావిడెంట్ ఫండ్ అమలు చేసివారి భవిష్యనిధికి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గత ఆరు నెలలుగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నప్పటికి అధికారుల్లో చలనం రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.